క్లుప్తంగా

వినతిపత్రం అందజేత



ములుగు: జిల్లా పరిషత్ తరుపున ఉపాధ్యాయులు, ఉద్యోగులకు జీపీఎఫ్ సేవలకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ.. ఎస్టీయూ జిల్లా సంఘం తరుపున గురువారం జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అధికారులతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్, ఉపాధ్యక్షుడు మూడ్ కసన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

వెంకటాపురం(కె): మండలంలోని రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుంటక నర్సింహారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాలను నుంచి 59 సంవత్సారల వయస్సు కలిగిన జూన్ 23 లోపు పట్టా చేసుకున్న రైతులు జూలై 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ



వెంకటాపురం(కె): మండల పరిధిలోని ముకునూగూరు పాలెం, మంగవాయి గ్రామాల్లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమం చేశారు. ఈ కార్యకరమాన్ని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెండు టీమ్‌లుగా 18 పంచాయతీల్లో నెల రోజుల పాటు దోమల మందు స్ప్రెయింగ్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది యాకలక్ష్మి, రామకృష్ణ, దుర్గారావు, రాఘవులు, భూపతి, తదితరులు ఉన్నారు.

సమీక్ష సమావేశం



వాజేడు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో తహసీలార్ సర్వర్ పాషా గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో తప్పు ఒప్పులను సవరింకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు తదితరులు ఉన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంటెమ్ మొగిళి అనారోగ్యంతో ఇటీవ మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పరామర్శించారు. మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి, మండల అధ్యక్షుడు పొడాల ఓంప్రకాశ్, శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు

చికిత్స పొందుతున్న బాలుడి మృతి



జశ్వంత్ (ఫైల్)

ఎస్ఎస్ తాడ్వాయి: కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఊరట్టం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటే నరసింహులు కుమారుడు కోటే జశ్వంత్ (16) నార్లాపూర్ జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాడు. కాగా కిడ్నీ వ్యాధితో కొన్ని నెలల క్రితం నుంచి బాధపడుతూ.. ఇటీవల వ్యాధి తీవ్రమవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో తరలించారు. కాగా చికిత్స చేస్తుడండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

వెంకటాపురం(ఎం): ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండాలని రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రజిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రగతి నివేదికలు లేకుండానే సమావేశానికి రావడంపై ఆయా శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి నివేదికలు లేకుండా సమావేశానికి వస్తే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. మండలంలో అధికారుల పనితీరు బాగాలేదని ఇప్పటికైనా మార్చుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. వచ్చే నెల ఆగస్టు మాసంలో మళ్లీ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని ఎంపీపీ రజితకు సూచించారు. అధికారులు అందరూ పూర్తి సమాచారంతో మండల సభకు హాజరుకావాలని, మండల సభకు హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు అందించడమే కాకుండా ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి శాఖ తరపున చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ నీరు మురికినీరుగా వస్తున్నాయని, ఈ నీటిని ప్రజలు ఎలా తాగుతారని వెంకటాపురం ఎంపీటీసీ జంగిలి శ్రీలత, కోఆప్షన్ మెంబర్ జాహీర్‌పాషా అధికారుల ముందు మిషన్ భగీరథ పైపులైను నుండి వచ్చిన నీటిని అధికారులకు చూపెడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని వారు డిమాండ్ చేశారు.



లబ్ధిదారులకు పోడు పట్టాలు అందిస్తున్న సతీష్‌రెడ్డి, నాగజ్యోతి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి



మండల సభలో కలుషిత నీటిని చూపిస్తున్న ఎంపీటీసీ శ్రీలత, కోఆప్షన్ మెంబర్ జాహీర్‌పాషా

పోడు పట్టాల పంపిణీ

మండలంలోని 158 మంది పోడు భూముల లబ్ధిదారులకు పట్టాదారు పాసుబుక్‌లను జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నాడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, జెడ్పీటీసీ రుద్రమదేవి, తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, డీడబ్ల్యూఓ ప్రేమలత పాల్గొన్నారు.

ఖాళీలను భర్తీ చేయాలి

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను డిప్యూటేషన్ పద్ధతిలో, సీఆర్‌టీలతో భర్తీ చేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌టీల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగాల శ్రీరాములు అన్నారు. నూతనంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక కావడంతో గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ పీఓ అంకిత్‌ను జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ 317 జీఓ ప్రకారం ఖాళీలను డిప్యూటేషన్, సీఆర్‌టీలతో భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, డిప్యూటేషన్ల విషయంలో కొన్ని ఉపాధ్యాయేతర సంఘాల జోక్యం ఎక్కువ కావడంతో పాఠశాలల్లోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పొదెం కృష్ణప్రసాద్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



పీఓ అంకిత్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న జేఏసీ నాయకులు

ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక

కన్నాయిగూడెం: మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో కొన్ని రోజుల నుంచి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. అడిట్ అనంతరం గ్రామాల పరిధిలో గ్రామ సభలు నిర్వహించి నివేదికలను ఆడిటర్లు ప్రజలకు వివరించారు. ఈ మేరకు గురువారం మండలంలోని రైతు వేదికలో ఉపాధిహామీ ఉన్నత అధికారులు, ఎంపీపీ జనగం సమ్మక్క అధ్యక్షతన ప్రజావేదికను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో అడిట్ చేసిన ఆడిటర్లు నివేదికల్లో ఉన్న వివరాలను చదివి వినిపించగా అవకతవకలు జరిగినట్లు బయటపడ్డాయి. ఒక్కో కుటుంబానికి రెండు మూడు జాబ్ కార్డులు ఉన్నట్లు వెలువడ్డాయి. సర్వాయి గ్రామ పంచాయతీలో ఒక కుటుంబంలో ఐదు జాబ్ కార్డులు ఉన్నట్లు తేలింది. మొక్కలు నాటకున్న నాటినట్లు బిల్లు, ట్రీ గార్డ్స్ బిల్లులు కాజేసినట్లు తెలిందమండలంలోని అన్ని గ్రామ పంచాయతీలల్లో కలుపుకోని రూ.68,607 రికవరీ ఉన్నట్లు ఈజీఎస్ అడిషనల్ డీఆర్‌డీఏ బాలకృష్ణ తెలిపారు. ఏపీడీ వెంకటనారాయణ, డీసీ రామానాథం, సోషల్ అడిట్ ఇన్‌చార్జ్ రాజశాకర్, ఎంపీడీఓ ఫణిచంద్ర, ఏపీఓ అంకూస్ పాల్గొన్నారు.



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

క్షయ నిర్మూలనకు కృషి



మంగపేట: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారి యమున, సిబ్బంది

మంగపేట: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి యమున అన్నారు. మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీలో ఆధ్వర్యంలో క్షయవ్యాధి(టీబీ) అనుమానితులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. వారం రోజులకు మించి దగ్గు, ఆయాసం, జ్వరంతో బాధపడుతున్న వారిని అనుమానితులుగా గుర్తించి పీహెచ్‌సీలో ఏసీఎఫ్ క్యాంప్ నిర్వహించి తెమడ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా అంతమొందిస్తామని సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శైలజ, హెచ్‌వి ముత్తమ్మ, రవి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ప్రగళ్లపెల్లిలో వైద్యశిబిరం

వాజేడు: మండల పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామంలో సబ్‌సెంటర్‌లో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మధుకర్, జ్ఞానస, రవీందర్ 46 మంది క్షయవ్యాధి అనుమానితలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూర్య ప్రకాశరావు, కోటి రెడ్డి ఉన్నారు.



వాజేడు: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

కాంగ్రెస్ హయాంలోనే కరెంట్ కష్టాలు

టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కరెంట్ కష్టాలను రైతులు అనుభవించి, తీవ్ర ఇబ్బందులు పడ్డారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద గురువారం నిరసన తెలిపి మాట్లాడారు. రైతులకు కేవలం 3గంటల విద్యుత్ చాలని మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను గురువారం ఖండించారు. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, సర్పంచ్, ఎంపీటీసీలు అడగాని రామారావు పాల్గొన్నారు.

మల్హర్: ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తాడిచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,. రేవంత్‌రెడ్డి మాటలు తెలంగాణ రైతాంగం మీద విషం జిమ్మే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్కా ప్రకాశ్‌రావు, సర్పంచ్ సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



డీఈ నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

ఎస్ఎస్ తాడ్వాయి: గ్రామంలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ట్రాన్స్‌కో డీఈ పులసం నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బీరెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అశన్నగూడెం ఎల్లాపూర్, బీరెల్లి ఎస్సీ కాలనీలో సర్పంచ్ జాజ చంద్రంతో కలిసి సందర్శించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై సర్పంచ్ ఆయనకు వివరించారు. గ్రామంలో కుటుంబాల సంఖ్య పెరిగాయని విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గ్రామంలోని పాత ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. వేలాడుతున్న వైర్లను సరిచేయాలని డీఈ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. బీరెల్లిలోని ఎస్సీ కాలనీలో కరెంట్ వైర్లు ఇళ్ల మధ్యలో ఉన్నాయని వాటిని తొలగించాలని చెప్పగా వాటి స్థానంలో పెద్ద స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు. ఈ సందర్భంగా డీఈని సర్పంచ్ చంద్రం, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఏఈ వేణుకుమార్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ ఉన్నారు.

సీతక్కను విమర్శించే స్థాయి లేదు

ములుగు: జాతీయ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్‌కు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ గిరిజన మహిళా అని చూడకుండా అవహేళన చేస్తూ, అవమానించేలా మాట్లాడడం సరికాదని అన్నారు. భేషరతుగా సీతక్కకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వెంకటాపురం(ఎం) మండల అధ్యక్షుడు మైస ప్రభాకర్, ములుగు మండల ఉపాధ్యక్షుడు అర్షం రఘు, నాయకులు ఓరుగంటి అనిల్, మాజీ ఎంపీటీసీ బీట్ల కొమురయ్య, రఘు, తాళ్లపల్లి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ ఇచంర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు కారం రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మట్టెవాడ తిరుపతి

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాగరమేష్

మంగపేట: మండలంలోని కోమటిపల్లి, కొత్తూరు మొట్లగూడెం గ్రామాల్లోని పలు నిరుపేద, బాధిత కుటుంబాలను రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడిష నాగరమేష్ గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కోమటిపల్లి నిరుపేద కుటుంబానికి చెందిన కొత్తపల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందగా పరామర్శించి రూ.4000, కొత్తూరు మొట్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద నాలి నాగలక్ష్మి అనే నిరుపేద గిరిజన మహిళ నడుము వెన్నుముఖ(డిస్క్ ప్రాబ్లమ్)తో అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోడంతో రూ.3,000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ బాడిష నవీన్, కొత్తూరు మొట్లగూడెం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లొల్లి శంకర్, కోమటిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు గొళ్లపల్లి శ్రీను, యూత్ నాయకులు వేణు, నాగరాజు, ట్రస్టు సభ్యులు ఆదినారాయణ, ఇందారపు రమేష్, మహేష్, జయరాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

ములుగురూరల్: సీపీఎం పస్ర గ్రామ కమిటీ అధ్యక్షుడు కొల్లు మల్లారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మల్లారెడ్డి మృతదేహంపై గురువారం ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. పార్టీలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతూ ప్రజాసంఘాల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వాడని ఆయన కృషిని కొనియాడారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, చిట్టిబాబు, గింది రాజేష్, అంబాల పోశాలు, సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, నాగరాజు, ఆదిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ములుగు: నిరసన తెలుపుతున్న కార్మికులు



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న మల్లికార్జున్

ములుగు: చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీల జేఏసీ జిల్లా కన్వీనర్ ఓరుగంటి రఘు కోరారు. న్యాయపరమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం పక్కన నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీఓ నంబర్ 60 ప్రకారం 30శాతం పీఆర్సీ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రమాదవ శాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 5లక్షల ఇన్సురెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప, జితేంద్ర చారి, అశోక్, సాంబయ్య, భద్రమ్మ, సుధాకర్, సురేందర్, రామకృష్ణ, రమేష్, బాబు, మాధవస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం ఎనిమిదవ రోజు శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. అర్హత కలిగిన కార్మికులను సహయ కార్యదర్శులుగా నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహచారి, పంచాయతీ కార్మికులు తాటి శ్రీను, రంజిత్, బుచ్చిబాబు, దేవరకొండ లక్ష్మణరావు, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

వాజేడు: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సదానందం, బాబు, భిక్షమయ్య, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె గురువారం ఎనిమిదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఫ్రూట్స్ వ్యాపారులు మద్దతు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలకు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఫ్రూట్స్ వ్యాపారి గోపి మాట్లాడుతూ.. గ్రామంలో పనిచేసే కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రూట్స్ వ్యాపారులు భాగ్యమ్మ, పద్మ, జీపీ కార్మికులు శ్రీనివాస్, వెంకన్న, రవి, లక్ష్మి, లాలు, ప్రణయ్, లక్ష్మీనారాయణ, మినాజ్, ఇర్సవడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజా సేవకుడు భుక్యా దేవాసింగ్ అన్నారు. గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సమ్మెచేస్తున్న కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగ దాయన మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

కార్మికులను చర్చలకు పిలువాలి



జల దీక్ష చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: పంచాయతీ కార్మికులను వెంటనే చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పార్టీ నాయకుడు రవిగౌడ్ అన్నారు. ములుగు మండలం సర్వాపుర్‌లో దీక్ష చేస్తున్న కార్మికులకు గురువారం సీపీఎం, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపి బొగ్గుల వాగులో జల దీక్ష చేటట్టారు. అనంతరం రవి గౌడ్ మాట్లాడుతూ... పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, పాయం నాగేష్, సల్లూరి విష్ణు, నిలి సాంబయ్య పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే పోడు పట్టాలు

ములుగు రూరల్: పోరాటాల ఫలితంగానే రాష్ట్రంలో పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శ సభ్యుడు ఎండీ అమ్జద్‌పాషా అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం చేసిన సుదీర్ఘ పోరాటంతో మండలంలో 452 మందికి పట్టాలు జారీ అయ్యాయని అన్నారు. ఎండీ గఫూర్ పాషా, కొర్ర రాజు, మామిడి నట్రాజ్, లక్ష్మీ, గుండెబోయిన రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ అమ్జద్ పాషా